LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

DAYS INN
D.R. UTTHAMA
మీ వేసవి సెలవులకు
ఉత్తమ నెలవు డి.ఆర్. ఉత్తమ
నెల్లూరుకు గర్వకారణంగా విరాజిల్లుతున్న డి.ఆర్. ఉత్తమ అందిస్తోంది
అద్భుతమైన, ఆకర్షణీయమైన ప్యాకేజి ఇదిది!
◆ మూడు రాత్రులు + నాలుగు రోజులకు కలిపి - రూ.2,500 + టాక్స్
◆ ఐదు రాత్రులు + ఆరు రోజులకు కలిపి - రూ.3,750 + టాక్స్
ఇద్దరికి బఫెట్ లంచ్, బ్రేక్‌ఫాస్ట్ ఉచితం! మరెన్నో ఎన్నెన్నో రాయితీలు!!
Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 72 సంచిక : 21 25.5.2001 శుక్రవారం 14 పేజీలు విడిప్రతి : రూ.2.00లు జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# నక్సలైట్ల గుప్పెట్లో తెలంగాణా అలజడి

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం పట్ల ప్రజలలో ఏ అభిప్రాయం వుందో లేదో తెలియదు కాని, రాజకీయ వాదులు మాత్రం అల్లకల్లోలం అయి పోతున్నారు. తెలుగుదేశం పార్టీలో ఈ కలవరం మరీ జాస్తిగా కన్పిస్తున్నది. మిన్ను విరిగి మీద పడినా చలించని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిలో కూడా వణుకు కన్పిస్తున్నది. దశాబ్దాలుగా మూలపడి వుండిన ఇచ్చంపల్లి, పులిచింతల వంటి తెలంగాణా సంబంధిత ప్రాజెక్టలను రాత్రికి రాత్రి, అటక మీద నుంచి దించి; దుమ్ము దులిపి; ఢిల్లీ వరకు మోసుకెళ్లి, సాక్షాత్తు ప్రధానమంత్రి చేతనే హామీ ప్రకటనలు చేయించడం అందువల్లనే. రాష్ట్రమంతా అట్టుడికిన కరెంట్ ఛార్జీలు ఉద్యమం పట్ల పెదవి విప్పి మాట్లాడి ఎరుగని ముఖ్యమంత్రి ప్రత్యేక తెలంగాణా అలజడిపై ప్రతి రోజు ఏదో ఒక వ్యాఖ్య చేస్తున్నాడు. దేవేంద్రగౌడ్ వంటి మంత్రులకు అదేపని నిర్దేశించాడు. అత్యవసర క్యాబినెట్ సమావేశాలు, మంత్రులతో పిచ్చాపాటి సమావేశాలు దీనిపైనే. జిల్లాల వారీగా కలెక్టర్, ఎస్పీ స్థాయి అధికారుల బదలీలు ఆగమేఘాల మీద జరిగిపోతున్నాయి.

కాంగ్రెస్ వాదులలోనూ హడావుడి కన్పిస్తున్నది. వారి దృష్టి ఉద్యమం నడపడం కంటె, ఉద్యమం తమ చేతులలో నుంచి జారి పోకుండా చూసుకోవడం మీదనే వుంటున్నది.

చంద్రశేఖర రావు చాలా తెలివైన పని చేశాడు. పంచాయతీ ఎన్నికలు రెండు నెలల దగ్గరకు రావడం చూసి తన తెలంగాణా రాష్ట్ర సమితికి ప్రారంభ ముహూర్తం నిర్ణయించడమే ఆయన చేసిన తెలివైన పని. ఈ ఎన్నికలు లేకుంటే ఈ ఉద్యమాన్ని ఎవరూ పట్టించుకుని వుండేవారు కారు. ఆయన కేకలు అరణ్య రోదన అయివుండేవి.

తొరవ 8వ పేజీలో

## దింపుడు కళ్లం ఆశ

పంచాయతీ ఎన్నికల వాయిదాకు చిట్టచివరి ప్రయత్నంగా కోర్టును ఆశ్రయించాడు ముఖ్యమంత్రి. రిజర్వేషన్ల నిర్ణయానికి మే 31తేది తుది గడువుగా నిర్ణయించింది గతంలో హైకోర్టు. దాని ప్రకారం ఆ తేదికి రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి అయిపోతుందని ప్రకటనలు చేస్తూనే, గుట్టుచప్పుడు కాకుండా మళ్లీ కోర్టుకు వెళ్లి జూన్ 13తేది వరకు గడువు పొడిగించుకున్నాడాయన. జూన్ 6తేది ఎన్నికల వాయిదా కోరుతూ నలుగురు వ్యక్తుల ద్వారా దాఖలైన నాలుగు రిట్ పిటీషన్లు విచారణకు రానున్నాయి. అదృష్టం బాగుండి హైకోర్టు వాటి మీద మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే - ఆ సాకు చూపించి ఎన్నికలను వెనక్కు

తొరవ 8వ పేజీలో

స్థలం అమ్మబడును



నెల్లూరు ఆచారి వీధిలో 200 అంకణాల స్థలం కలదు. విడిగా కూడా ఇవ్వబడును. ఆఫీసులకు, లాడ్జీలకు, కోచింగ్ సెంటర్లకు, కళ్యాణమండపానికి అనుకూలమైనది.
వివరాలకు
ప్రమోటర్ : డి. కన్నయ్య
డి. కన్నయ్య, ఫోన్ : 314305

VRIAS


V.R. INSTITUTE OF ADVANCED STUDIES
(Affiliated to Sri Venkateswara University, Tirupati - 517 502)
A.C. Subbareddy Building (V.R. Law College), Nellore.

V.R. College, Nellore, imparting quality education for the past 120 years now offering the following courses for the academic year 2001 - 2002.

- Experienced faculty.
- Well equipped Science Laboratory.
- State-of-the-Art Computer Laboratory.

B.Sc., : 1. Mathematics, Physics, Computer Science.
2. Mathematics, Statistics, Computer Science.
3. Micro-biology, Bio-chemistry, Chemistry.
4. Bio-chemistry, Chemistry, Zoology.
B.Com., : Computer Applications






92% results in 1999 - 2000 with 31 distinctions out of 80 intake.

Raji - Raji Ads

# దేశంలో ఆశలు, అలుకలు - కాంగ్రెస్‌లో అడిగేవాడు ఏడి?

జిల్లా పరిషత్ ఎన్నికల జ్వరం రాజకీయవాదులలో నూట ఆరు డిగ్రీలకు పెరిగిపోతున్నది. చంద్రబాబు ఎన్నికలు పెడతాడా, లేక చివరి నిముషంలో ఏదో ఒక కుంటి సాకు చూపించి దాటవేస్తాడా అన్న సందేహం వున్నప్పటికీ, వుర వుర దాచిపెట్టుకోవడం ఎవరి తరం కావడం లేదు. నిజానికి ఇప్పటి ప్రభుత్వ విధానంలో జిల్లా పరిషత్‌కు పెద్ద ప్రాముఖ్యత లేదు. పాత రోజులలో జి.ప. ఛైర్మన్ అంటే జిల్లాకు సర్వాధికారిగా భావింపబడే వాడు. మంత్రులకంటే అధికంగా పెత్తనం చలాయించేవాడు. కాని తెలుగుదేశం వచ్చిన తర్వాత జి.ప. ఛైర్మన్‌ను వట్టి దిష్టి బొమ్మగా మార్చి పారేశారు. పేరుకు ఆ పదవి; ఏ అధికారం లేదు. గ్రామాలలో రోడ్లు, స్కూలు భవనాలు వంటివి మంజూరు చేసే అధికారం కలెక్టర్లకు దఖలు పరిచారు; పెద్ద పనులైతే జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలి పెత్తనం; అన్ని రకాల నియామకాలు ఛైర్మన్ పరిధి నుంచి తొలగిపోయాయి. చివరకు ఆయ్యవార్ల బదలీలను సైతం కౌన్సిలింగ్ ద్వారా జరిపిస్తున్నారు. జి.ప. ముఖ్య అధికారిపై ఛైర్మన్‌కు పెత్తనం లేదు. అతడి బదలీ, క్రమశిక్షణా చర్య వంటివి ప్రభుత్వమే చేస్తున్నది. ఆ అధికారి దయతలిస్తే ఫైల్ ఛైర్మన్ వద్దకు వస్తుంది; లేకుంటే గోళ్లు గిల్లుకోవడం తప్ప చేయగల్గింది లేదు. ఇంజనీరింగ్ విభాగంలో ఛైర్మన్ ప్రస్తావనే వుండదం లేదు. పంచాయతీలకు నిధులు కేటాయింపు సైతం నేరుగా కలెక్టర్ ఆఫీసు నుంచే జరిగి పోతున్నది. మండలాధ్యక్షులతో ఛైర్మన్‌కు సంబంధం లేదు. జడ్పీటిసి సభ్యులు - జి.ప. సమావేశానికి హాజరై బత్తా తీసుకోవడం తప్ప

## జి.ప. ఎన్నిక ముచ్చట్లు

చేయగల్గిన పని ఏదీ లేదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలు కూడా జి.ప. ఛైర్మన్ వెనుక చేతులు కట్టుకుని నిలబడాల్సిన పరిస్థితి వుండేది. ఇప్పుడు జి.ప. ఛైర్మన్ ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బ్రతకాలి తప్ప స్వతంత్రించి ఏదీ చేయలేరు.

ఛైర్మన్ పదవిని ఇంతగా విలువలేని అలంకారంగా మార్చి పారేసినా దానిపై మోజు మాత్రం నవ నవలాడడం విచిత్రం. ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేలకు; రిజర్వేషన్ల వల్లనో, మరొక కారణంగానో ఎప్పటికీ ఎమ్మెల్యే కాలేని రాజకీయవేత్తలకు ఇంతకంటే మంచి అవకాశం వేరొకటి లేకపోవడం వల్లనే ఈ మోజు అయివుండవచ్చు.

నెల్లూరుకు సంబంధించినంత వరకు తెలుగుదేశం పార్టీలో జి.ప. పదవికి పోటీ అధికంగా వుంది. అరడజను మందికి పైగా ఆశ పడుతున్నారు. జనరల్ స్థానమైతే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, వేనాటి మునిరెడ్డి వగైరాలు చాలా మంది వున్నారు. బిసి అయితే మాత్రం పోటీ లేదు - బీద రవిచంద్ర ఒక్కడికే అవకాశం.

ఛైర్మన్ అభ్యర్థి తన వాడై వుండాలని మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి కోరుకోవడంలో ఆశ్చర్యం లేదు. జిల్లా పెత్తనంతో పాటు ఎన్నికల ఖర్చు మొత్తం జేబులోనుంచి తీసేది ఆయనే కదా. అయితే ఆయనకు ఆ అవకాశం దక్కకుండా చేయడానికి మరొక ప్రక్క ప్రయత్నం జరుగుతున్నది. అన్ని పదవులు అల్లూరుకేనా అనే నినాదం ఒకటి లేవ దీశారు. మంత్రికి వ్యతిరేకంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభ్యర్థి ఒకరు రంగంలోకి దిగడం ఖాయం;

తొరవ 7వ పేజీలో

# సణుగుడు

## * ఎక్కువైతే ఏది కూడా వెగటే !

అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు పెద్దలు. తీపు కూడా అదే పనిగా తింటే వెగటు కల్గుతుంది. మంచి అయినా మితి మీరి చేస్తే వికటిస్తుంది. నెల్లూరు జిల్లాలో పోలీసు సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరెడ్డి గారి పని తీరు ఆ దిశలో నడుస్తున్నాదా అన్న సందేహం కల్గుతున్నది.

ఎస్పీ గారి వుద్దేశ్యాలు మంచివి, ప్రజలకు తాను చేయగల్గినంత వరకు మంచి చేయాలన్న తపన గొప్పది. దానితోనే గత ఆరేడు నెలలుగా తిండి, నీళ్లు మర్చిపోయి పని చేస్తున్నాడాయన. పొద్దు పొడిచింది మొదలు, అర్ధరాత్రి వరకు ఒక యంత్రం వలె పనిచేస్తున్నాడు, తన సిబ్బంది చేత చేయిస్తున్నాడు. జిల్లా చరిత్రలో ఇటువంటి అధికారిని చూడలేదు అన్న గుర్తింపు పొందాడు. మొల మీద గోచి లేని వాడు కూడా తనకు ఎవరి వల్ల అన్యాయం జరిగినా నేరుగా ఎస్పీ ఆఫీసుకు నడిచి వచ్చే పరిస్థితి ఏర్పడింది. వచ్చింది బీద వాడా, గొప్ప వాడా; పలుకుబడి కల్గిన వాడా, అనామకుడా అన్న తేడా లేకుండా అందరిని సమ దృష్టితో చూసి ప్రజల మెప్పు పొందుతున్నాడు ఎస్పీ గారు.

అయితే తన దగ్గరకు వచ్చిన వాడికి న్యాయంచేయాలన్న ఈతపన - అత్యుత్సాహంగా మారుతున్నదా అన్న సందేహం కల్గుతున్నది. ఇద్దరు వ్యక్తుల మధ్య సాధారణంగా నడిచే ఇంటి బాడుగ పేచీలు, అప్పు లావాదేవీలు, మొగుడు పెళ్లాం మనోవర్తులు, పొలం తగాదాలు వంటివాటిలో సైతం ఎస్పీ గారు జోక్యం చేసుకోవడం అంత సమంజసం కాదని మా అభిప్రాయం. ఇంటి బాడుగ సక్రమంగా ఇవ్వడం లేదనో లేక తీసుకున్న అప్పు చెల్లించడం లేదనో తన దగ్గరకు ఎవరైనా వస్తే, వారి విజ్ఞప్తి పత్రంపై సంతకం చేసి సంబంధిత పోలీసు స్టేషన్‌కు పంపుతున్నాడాయన. పోలీసులు దానిపై

### డోలేంద్ర

విచారణ జరిపి, నిజం నిగ్గు తేల్చి, న్యాయం చేయాలన్నది ఆయన వుద్దేశ్యం. కాని జరుగుతున్నది మాత్రం అది కాదు.

ఎస్పీ గారు నుంచి కాగితం రాగానే పోలీసు అధికారులు, చివరకు కానిస్టేబుళ్లు కూడా దాన్ని అడ్డం పెట్టుకుని దౌర్జన్యం చేస్తున్నారు. సమాజంలో గౌరవంగా బ్రతికే వారిని కూడా క్రిమినల్స్ వలె పరిగణిస్తూ, స్టేషన్‌కు పిలిపిస్తున్నారు. ఇళ్లకు, అంగళ్లకు, ఆఫీసులకు కానిస్టేబుళ్లను పంపి పరువు తీస్తున్నారు. స్టేషన్‌కు వచ్చిన తర్వాత ఎస్‌ఐ లేదా,

తొరవ 8వ పేజీలో


# సంస్మరణ



మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు, బంధు జనప్రియులు, సమతావాది

## పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2001 తేదికి

**పదమూడు సంవత్సరాలు నిండుతాయి.**

ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ...

భార్య : పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు

డా పూండ్ల శ్రీనివాసులురెడ్డి

పూండ్ల వెంకురెడ్డి

కోడళ్లు

పూండ్ల దేవసేన, పూండ్ల అరుణ

మనుమలు ... మనుమరాండ్రు

సరిత, సతీష్, వినీల, షాలిని

# శుభాకాంక్షలు



డాక్టర్ సి. రాధాకృష్ణారెడ్డి గారు డాక్టర్ విక్రమ్ సారాబాయి అవార్డును గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ కేశూభాయి పటేల్ చేతుల మీదుగా అందుకొంటున్న దృశ్యం.

బయోటెక్నాలజీలో భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త

## డాక్టర్ సి. రాధాకృష్ణారెడ్డి గారు

డాక్టర్ విక్రమ్ సారాబాయి అవార్డు అందుకున్న సందర్భంలో ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ

**మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.**

మేనకోడళ్లు

**కాకాణి పూజిత • కాకాణి సుచిత**

కుమార్తెలు

**డి. స్వాతి • వి. సుధావల్లి • డి. సౌమ్య • సి. అమృతవల్లి**

# శ్రీ కస్తూరిదేవి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ కమిటీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న సంస్థ

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడినది), కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణం, దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 326451

## మంచి ఫలితాల నిలయం శ్రీ కస్తూరిదేవి విద్యాలయం

10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన మా విద్యార్థినీ విద్యార్థులకు శుభాభినందనలు

25 ఎకరముల విశాల ప్రాంగణంలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతిభకు, క్రమశిక్షణకు మారుపేరుగా, సేవా దృక్పథంతో మధ్యతరగతి కుటుంబీకులకు అందుబాటు ఫీజులతో, సమర్థవంతమైన సిబ్బందిచే నిర్వహింపబడుతున్న సంస్థ.

రవీంద్రనాథ్ ఠాకూర్ గారి శాంతినికేతన్ స్ఫూర్తితో, ఆధునిక కంప్యూటర్ శిక్షణా విభాగంతో

- ప్లే క్లాస్ నుండి 10వ తరగతి వరకు
- ప్రత్యేక శ్రద్ధతో తరగతులు నిర్వహిస్తున్న సంస్థ.

నాయకత్వపు లక్షణాలను ప్రోత్సహించి, విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నత శిఖరాలవైపు నడిపించడమే మా లక్ష్యం. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే మా ధ్యేయం.


వి. స్రవంతి - 604


టి. గిరిజ - 486


ఎస్. అంబిక - 413


జహీర్‌అహ్మద్- 400


కె. లక్ష్మిప్రియ - 382


చందిప్రియ - 331


పి. అపర్ణలక్ష్మి - 447


ఎల్. ప్రతిమ - 428


స్వర్ణలత - 464


టి. సునీత - 460


మహేష్‌కుమార్-306


రజత్‌రాజా - 346


రజనీకాంత్ - 332


శ్వేత - 386


జి. రాజేశ్వరి - 411


ఏ. ఇంద్రాణి - 418

జి.వి.కె. రెడ్డి
అధ్యక్షులు

ప్లే క్లాసు నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

జె.వి. రెడ్డి
సెక్రటరీ & కరస్పాండెంట్

# క్సలైట్స్

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ నాటికి ఈ ఉద్యమం ల్ల తెలంగాణా ప్రజలలో అంతగా క్తి కన్పడడం లేదు. కరీంనగర్ సభ జయవంతం అయిన మాట నిజమే యినప్పటికీ, ఆ ఒక్క దానితో మొత్తం ద్యమం పట్ల ప్రజల స్పందన అంచనా యడం అవివేకం. నిజం చెప్పాలంటే మ్మం, నల్గొండ వంటి జిల్లాలలో ద్యమ వ్యతిరేకత కన్పిస్తున్నది. ప్రత్యేక లంగాణా ఏర్పడితే, కృష్ణానది నుంచి మకు పారుతున్న నీటికి అవరోధాలు ర్పడుతాయని ఈ జిల్లాల రైతాంగం యపడుతున్నది.

ఇంకొక ప్రక్క మొత్తం ఉద్య న్ని తమ గుప్పెటలోకి తీసుకోవడానికి ప్పల్ దళాలు శాయశక్తులా ప్రయత్ని న్నాయి. ఆడబోయిన తీర్థం ఎదురైె ట్లు, దండకారణ్యంలో తమ ,విప్లవ భుత్వం నెలకొల్పాలని కలలు కంటు నక్సలైట్ నేతలకు ఈ వేర్పాటు లజడి అనుకూలంగా కన్పిస్తున్నది. ంధ్ర నుంచి విడివడితే తెలంగాణా ష్ట్రం ఆర్థికంగా, రాజకీయంగా, పోలీసు రంగా బలహీన పడిపోతుందని వారి ంచనా. ఆ ప్రభుత్వాన్ని లొంగదీసి త్తం రాష్ట్రం తమ చెప్పు చేతలలో ండేటట్లు చేసుకోవచ్చునని వారి లోచన.

ఇప్పటికే తెలంగాణా జిల్లాల్లో లుగుదేశం మంత్రులు తిరగగల్గే స్థితి లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ల్లాల పర్యటనలకు వెళ్లరాదని పోలీసు న్నతాధికారులు సలహాలిస్తున్నారు. మ మాట వినకుండా గ్రామాలకు వెళ్తే, ము వారి ప్రాణాలకు రక్షణ కల్పించ ని తెల్చి చెప్తున్నారు. ఈ నేపథ్యంలో త్యేక తెలంగాణా ఏర్పడితే ఏమి రుగుతుందో చెప్పనవసరం లేదు. దువల్లనే చంద్రశేఖరరావును ముందు ట్టి మొత్తం కథను నక్సలైట్ నేతలు పిస్తున్నారిప్పుడు. వీరిద్దరి సంబం లపై పోలీసుకు స్పష్టమైన అవగాహన న్నా. ఈ ఉద్రిక్త వాతావరణంలో ంద్రశేఖరరావు జోలికి వెళ్తే, అది జకీయ అలజడికి దారి తీయ వచ్చు భయంతో సైలెంట్‌గా వుండిపో న్నారు పోలీసులు.

ప్రత్యేక తెలంగాణా అసాధ్యమైన ్యమని, ఈ ఉద్యమం నడిపే ప్రతి కు తెలుసు. కాని ఎవరి రాజకీయ ర్థాలతో వారు ఈ నిప్పు రాజేయాలని స్తున్నారు. అగ్గి పుల్ల వెల్గించగల్గితే లు, దావానలంలా దానంతట అది టుకుంటుంది అన్నది వీరి అంచనా.

ఎన్నికల సమయం కాబట్టి రానున్న రెండు మూడు నెలల పాటు ఈ అలజడి భరించక తప్పదు. ఆ తర్వాత ఉద్యమం వూసు కూడా వుండదని పరిశీలకుల అభిప్రాయం. అయితే ఈలోగా దీన్ని నక్సలైట్లు తమ చెప్పు చేతలలో పెట్టుకోకుండా చూడవల్సిన బాధ్యత మాత్రం పోలీసు పైన, ప్రభుత్వం పైన వుంది. *

## సణుగుడు

2వ పేజీ తరువాయి

సిబ చెప్పిందే న్యాయం అవుతున్నది. అదేమని అడిగితే ఎస్పీ దొరగారు ఈ విషయంలో చాలా సీరియస్‌గా వున్నారు. చెప్పిన మాట వినకుంటే బొక్కలో తోయమన్నారు అని బెదరిస్తున్నారు. దానికి భయపడి తప్పు చేయకున్నా తల దించుకుని పరిహారం చెల్లించవల్సి వస్తున్నది.

చాలా అన్యాయం ఈ పరిణామం. ఎస్పీ గారు సదుద్దేశ్యంతో ఇస్తున్న ఆదేశాలు ఇట్లా సాధారణ ప్రజలకు ప్రాణ సంకటాలుగా మారడం సమంజసం కాదు. వ్యక్తుల మధ్య వుండే స్వల్ప పేచీలు పోలీసు స్టేషన్ల వరకు వెళ్ల వల్సిన అవసరం లేదు. పోలీసు చేతికి పంచాయతీ అధికారం దఖలైతే జరిగేది కీడే తప్ప మేలు కాదు. అందరు పోలీసులు ఎస్పీ గారి వలె వుండరు. వారి ఆలోచన తీరులో, ఆచరణ పద్ధతులలో వక్ర బుద్ధులు వున్నప్పుడు ఈ చర్యల వల్ల జరిగేది మంచి కాదు - మహా ప్రమాదం.

అందువల్లనే సివిల్ తగాదాల జోలికి పోలీసు వెళ్లడానికి లేదని సుప్రీంకోర్టుతో సహా ప్రతి న్యాయ స్థానం స్పష్టమైన తీర్పులు ప్రకటించింది. సామూహికంగా ప్రజలను వంచించే దగాకోరు ఫైనాన్స్ కంపెనీల వంటి వాటిలో పోలీసులు కొంత వరకు జోక్యం చేసుకుని, డబ్బు రాబట్టి, అమాయకంగా మోసపోయిన వారికి న్యాయం చేయడం - అది చట్ట విరుద్ధమైనా జనం స్వాగతిస్తున్నారు. కాని కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య పరిమితమైన వ్యవహారాలలో పోలీసులు తలదూర్చి, నియంతృత్వంగా తీర్పులు చెప్పడం మొదలు పెడితే అన్యాయం జరిగి పోతుంది. ఇది చాలా ప్రమాదకర పరిణామం.

ఎస్పీ గారూ, మీ ఉత్సాహాన్ని నీరు గార్చాలని లేదా మీరు మంచి ఉద్దేశ్యంతో చేస్తున్న సత్ప్రయత్నాలకు చెడు వ్యాఖ్యానం చేయాలన్నది మా వుద్దేశ్యం కాదు. కాని మీ సత్ప్రయత్నాలే మీ సిబ్బంది చేతిలో పడి జన సంకటాలుగా మారుతున్నాయి. ఈ పొరపాటు సరిదిద్దుకోవడం చాలా అవసరం. వ్యక్తిగత తగాదాల విషయంలో ఆదేశాలు జారీ చేయడానికి మీకు మీరుగా కొన్ని పరిమితులు విధించుకోవడం తప్పని సరి. నేర స్వభావం కల్గిన వ్యక్తులు ఇచ్చే కాగితాలకు కూడా రొటీన్‌గా క్రిందికి పంపడం ప్రమాదకరం. బలహీనులపై బలవంతులు దౌర్జన్యంగా కన్పడిన వాటికి మాత్రమే మీ జోక్యం పరిమితమైతే జనం హర్షిస్తారు; ఆ పరిధి అతిక్రమిస్తే మీరు చేసే మంచి వికటిస్తుంది. *

## సినిమా

11వ పేజీ తరువాయి

దర్శకుడు ముత్యాల సుబ్బయ్య చెప్పారు. ఆ మధ్య ఒకావిడ నా సినిమాకో కథ చెబుతానని వచ్చింది. మూడు గంటలకు ఇంటర్వెల్ కూడా కాలేదు. సాయంత్రం వరకు కథ విని ఆమెను నిరుత్సాహ పరచకూడదని, చెప్పిన కథ సినిమాకు పనికి రాదని మరో కథ తయారు చేసుకోరమ్మని పంపించాను. కథలు వింటాను కాబట్టి చాలా మంది వచ్చి వినిపిస్తున్నా విసుక్కోకుండా బాగుంటే అవకాశం ఇవ్వడం, లేకుంటే భోజనం పెట్టి పంపిస్తుంటానని ముత్యాల సుబ్బయ్య వివరించారు.

## ంపుడు కళ్లం

మొదటి పేజీ తరువాయి

వేయాలన్నది ప్రయత్నం. ఆ పుడు కళ్లం ఆశతోనే ఈ గడువు గింపు. పైకి మాత్రం పంచాయతీ కలు సుప్రీంకోర్టు విధించిన జూలై తేది గడువుకు ముందే జరిపి తామని గంభీరంగా ప్రకటనలు స్తున్నారు. పచ్చి మోసం ఇది; కాని లను మోసం చేయడం ముఖ్య త్రికి మంచి నీళ్ల ప్రాయం. అందులో త్రం ఏమీ లేదు. అప్పుడు కోర్టులు డా ఆ వంచన విద్యకు బలి పోతున్నాయి. అంతే తేడా!




# జిల్లావార్తలు

6వ పేజీ తరువాయి

కొరత తీవ్రరూపం దాల్చింది.

గత సీజన్‌లో సాగు చేసిన వరి, పత్తి, చెరుకు, పసుపు సకాలంలో సాగునీరందక చేతికందకుండానే రైతులు అప్పులపాలు కావలసి వచ్చింది. గత సంవత్సరం పసుపు దిగుబడి అధికంగా వచ్చి క్వింటాలు 12 వందలు నుండి 14వందల వరకు అమ్మగా ప్రస్తుతం 3 నుండి 4 వందలు అమ్ముతుంది. పత్తి తెగుళ్ల బారినపడి ఆదిలోనే రైతులు నష్టాలు చూడాల్సి వచ్చింది. వరి నీరు చాలక బొందులు కోసుకొని పశువులకు మేతగా వేస్తున్నారు.

పండ్ల తోటల రైతుల పరిస్థితి చాలా దారుణంగా వుంది. సంవత్సరం పొడవునా పెట్టుబడి పెట్టినా కాపుదశలో మామిడి, నిమ్మచెట్లకు సరిపడా నీరు లేక పోవడంతో పూర్తిగా వాడు మొహం పట్టి నిలువునా ఎండి పోతున్నాయి. డబ్బు వ్యయం చేసి బోర్లు వేసుకొన్నా విద్యుత్ కోత రైతుల్ని కృంగదీస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉదయగిరి రైతులకు ఖచ్చితంగా వలసలే శరణ్యం అవుతాయి. ప్రభుత్వం మెట్ట ప్రాంతాలైన ఉదయగిరిని డెల్టా ప్రాంతాలతో పోలికపెట్టక ప్రత్యేక దృష్టితో ప్రత్యేక నిధులు కేటాయించి సత్వరమే ఆదుకొంటే తప్ప లేదా గత్యంతరం లేదు. దీని కోసం ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఎమ్మెల్సీ కరణం బలరాం తమ శక్తియుక్తులన్నీ ప్రదర్శించాలి లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుంది.

## బుచ్చిలో నీటికి కటకట

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మూడు గ్రామాలలోని ప్రజలు మంచినీటికి కటకట లాడుతున్నారు. తమ గ్రామాలకి మంచినీటి సౌకర్యం కల్పించమని అధికార్లకు మొత్తుకున్నా ఫలితం కానరావడం లేదంటున్నారు. కట్టుబడిపాళెంలో గతవారం రోజుల నుంచి చుక్కనీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. అలాగే పవ్వేరు, పెనుబర్తి, పొలినాడి చెరువు, దానికి అనుబంధంగా ఉండే గిరిజనకాలనీలలో గుక్కెడ మంచినీట కోసం గంటలతరబడి నిరీక్షిస్తున్నారు. మండల స్థాయి అధికారులు సమీక్షల పేరుతో కాలయాపన చేయడం తప్ప పనిచేసిన దాఖలాలు లేవు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల చర్మం మరీ మందం. చేచే అంటే తప్ప వారు పనిచేయరు. కలెక్టర్ గారు స్పందించి మంచినీట సౌకర్యాన్ని తమ గ్రామాలకు కల్పించాలని కోరుతున్నారు.

## కోడూరు వైద్యశాల వుండీలేనట్లే!

తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరులో గ్రామస్తులు, దాత కావలిరెడ్డి రంగారెడ్డి కృషితో రూపుదిద్దు కొన్న వైద్యశాల ఉండీలేనట్లుగా వుంది. ఈ వైద్యశాలలో ఇద్దరు డాక్టర్లు, స్టాఫ్ నర్సు, ఎ.ఎన్.ఎం., ఇద్దరు ఎం.ఎన్.ఓ., ఎఫ్ఎన్ఓ, స్వీపరు, తోటి, జూనియర్ గుమస్తా నియమితులయ్యారు. వీరి జీతాలకు నెలకు 75వేల రూపాయలు ఖర్చవుతుంది. కాని ఆస్పత్రిలో పనిచేసే ఒక డాక్టర్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయను డిప్యూటేషన్‌పై వెళ్లిపోయారు. మరో డాక్టర్ పై చదువులకు ఢిల్లీ వెళ్లిపోయారు. దీంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వుంటున్నారు. వేళకురారు, ఒకవేళ వచ్చినా వైద్యం చేయరు. గ్రామంలో ఎవరూ కాపురం ఉండడం లేదు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో నెల్లూరుకు వెళ్లక తప్పడం లేదు. ఇక్కడ సిబ్బంది తన పనులు తాము చేసుకొనేలా జిల్లా వైద్య శాఖాధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

## వెంకటగిరిలో నీటి సమస్యకు 30లక్షలు!

వెంకటగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 30 లక్షల 40వేలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. ఈ డబ్బులతో 75 బోర్లు వేయిస్తామన్నారు. ఓజిలి మండలం 11, వెంకటగిరి మండలం 17, వెంకటగిరి టవున్‌లో 7, డక్కిలిలో 12, సైదాపురం మండలంలో 14బోర్లు ఈ నిధులు వెచ్చించి వేయిస్తారు. కోట మండలంలో తాగునీట విస్తరణ పనులకు 5.20లక్షలు, వెంకటగిరిలో తలిమిట్ట కాలువ పూడికతీత పనులకు 2.80లక్షలు మంజూరయ్యాయన్నారు.

## తుమ్మగుంటలో శాస్తా కళ్యాణం

తుమ్మగుంటలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వామి వారి శాస్తా కళ్యాణం జూన్ 3తేది జరుగుతుంది. కుర్తాళం సిద్దేశ్వరి పీఠాధిపతులు శివచిదానంద భారతిస్వామి నేతృత్వంలో మాచవోలు రాజశేఖరశాస్త్రి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఓసి ఐక్యసంక్షేమసంఘం

నెల్లూరు జిల్లా ఓసి ఐక్య సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మనుబోలు మండలానికి చెందిన ఎమ్వీ రమణారెడ్డి నియమితులయ్యారు. రాష్ట ఓసీల సంక్షేమ సంఘం కార్యదర్శి ఈ నియామకం చేశారు. జిల్లాలోని ఓసి సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యల గూర్చి ముందు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని రమణారెడ్డి చెప్పారు.

## దొంగల భయం

6వ పేజీ తరువాయి

కూల్‌డ్రింక్ షాపులలో మద్యం కారు చౌకగా అమ్మకాలు సాగిస్తున్నారు. రేబాల మెయిన్‌రోడ్డు సెంటర్‌లో అయితే ఆరు గంటలు దాటితే ఆ సెంటర్‌లో మహిళలు తిరగలేని పరిస్థితి నెలకొనివుంది. ఆ సెంటర్ నుంచి రేబాల గ్రామంలోకి వెళ్లేందుకు మహిళలు వెళ్లలేని పరిస్థితి నెలకొని వుంది. ఈ వ్యవహారాన్ని చక్కదిద్దాల్సిన ఎక్సైజ్ అధికారులు కుంభకర్ణుల్లాగా నిద్రపోతున్నారు; సివిల్ పోలీసులు అయినా పట్టించుకోరు. కొత్త సిఐ సిలార్ చొరవ తీసుకొని బుచ్చిలో కూల్‌డ్రింక్ షాపులలో మద్యం ప్రియుల ఆగడాలను అరికట్టాల్సి వుంది.

## బోగస్

6వ పేజీ తరువాయి

పాళెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు డొకరు ఈ విధంగా ఉద్యోగం చేస్తున్నట్లు రూఢి చేసుకొన్నారు. గత ఏడాది జరిగిన టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లో పలువురు వికలాంగులుగా సర్టిఫికెట్లు దాఖలు చేసి ఆ కోటాలో ఉద్యోగాలు పొందారు. రాజకీయ పలుకుబడి, డబ్బుతో విచారణాధికారులను లోబర్చుకొనే ప్రయత్నాల్లో, దొడ్డిదారిన ఉద్యోగాలు పొందిన వారు వున్నట్లు తెలిసింది.


**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరానికి | రూ.100లు |
| విదేశాలకు | రూ.750లు |

**ప్లాట్లు - అమ్మకము**

లక్ష్మీపురం, శెట్టిగుంటరోడ్డులో 17 అంకణముల నుండి 24 అంకణముల విస్తీర్ణము గల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరాలకు

**కె. లక్ష్మయ్య**

Ph: 326378 (O); 304839 (R)



# శ్రద్ధాంజలి



మమతానురాగాలు మాకు పంచి,
మా హృదయంలో చెరగని ముద్రవేసిన
మా అమ్మ

## శ్రీమతి మాగుంట కౌసల్యమ్మ గారి

## తృతీయ వర్ధంతి

26.5.2001 తేది శనివారం

ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

జననం : 5.2.1931
మరణం : 26.5.1998

- మాగుంట సుధాకర రెడ్డి
- మాగుంట శ్రీనివాసులు రెడ్డి
- మాగుంట విజయ్ రెడ్డి

కుటుంబసభ్యులు

Registered : RN 1156 / 57





# సంస్మరణ









జననం
21.9.1918

మరణం
29.5.1997

# శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి గారు

మాజీ శాసనమండలి సభ్యుడు, నెల్లూరు

పరమపదించి 29.5.2001 తేదికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతాయి.

## చతుర్ధ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**కుటుంబ సభ్యులు**

... Zaminryot Press, Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.